బీజేపీ అభ్యర్థులు వీరే..

పాతబస్తీ పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు భారతీయ జనతాపార్టీ తన అభ్యర్థులను ప్రకటించింది. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఊహించిన వారికే దాదాపు టికెట్లు దక్కాయి. దీంతో కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచార రంగంలోకి దిగుతున్నారు. ఇక అభ్యర్థులు అస్త్రశస్త్రాలను సిద్ధం చేస్తున్నారు.

కార్వాన్

అభ్యర్థి పేరు: టి.అమర్‌సింగ్



భార్య: నీతాసింగ్
తండ్రి: లోక్‌మాన్‌సింగ్
తల్లి: అనసూయభాయి
విద్యార్హత: ఇంటర్మీడియట్
వృత్తి: వ్యాపారం, క్యాస్ట్: బీసీ–రాజ్‌పుత్,
నివాసం: కార్వాన్, పిల్లలు: ఇద్దరు

రాజకీయ నేపథ్యం: 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఆయన కార్వాన్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి బీజేపీ కార్వాన్ ఇన్‌చార్జీగా వ్యవహరిస్తున్నారు. పార్టీ అన్ని విభాగాలను పటిష్టం చేసిన ఘనత ఆయనకే చెందుతుంది. ఇటు పార్టీ రాష్ట్ర అధిష్టానంతో పాటు అటూ అప్పటి బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్, ప్రస్తుతం అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డితో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. కార్వాన్‌లో పార్టీ పటిష్టం చేసి ఈ సారి ఎలాగైనా గెలవాలని ఆయన అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

చాంద్రాయణగుట్ట

అభ్యర్థి పేరు: ఊరడి సత్యనారాయణ



పేరు: ఊరడి సత్యనారాయణ ముదిరాజ్
తల్లిదండ్రులు: తండ్రి అనంతయ్య
పుట్టిన తేది, వయసు:
1956 జూన్ 7, (69) ఏళ్లు
విద్యార్హత: పదో తరగతి, నివాస ప్రదేశం: కందికల్ గేట్
వృత్తి: రాజకీయం, ప్రవృత్తి: రియల్ ఎస్టేట్ వ్యాపారం
కుటుంబం: భార్య రాజమణి గృహిణి, కుమారుడు ఆనంద్ వ్యాపారం చేస్తుంటాడు. కుమార్తె అర్చన గృహిణి

అనుభవం: 1980 నుంచి పార్టీలో కొనసాగుతున్నారు. పాతబస్తీలో గొడవలను దృష్టిలో ఉంచుకొని స్థానిక యువతకు కర్రసాము, కరాటే, మల్లయుద్ధం వాటిలో శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు. గతంలో పార్టీ చాంద్రాయణగుట్ట అసెంబ్లీ కన్వీనర్, అలియాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం.

గోషామహల్

అభ్యర్థి పేరు: టి.రాజాసింగ్



వయసు: 47
విద్యార్హత: (ఎస్ఎస్‌సీ)
కుటుంబ నేపథ్యం: భార్య, నలుగురు పిల్లలు, మధ్యతరగతి కుటుంబం

రాజకీయ నేపథ్యం: 2009లో మంగళ్‌హాట్ డివిజన్ నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కార్పొరేటర్‌గా విజయం సాధించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం నుంచి అప్పటి సిట్టింగ్ మంత్రి ముఖేష్ గౌడ్‌పై 47 వేల మెజార్టీతో గెలుపొందారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నుంచి రెండోసారి బీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రేమ్‌సింగ్ రాథోడ్‌పై 17 వేల మెజార్టీతో గెలుపొందారు.

- ప్రొఫెషన్: రాజకీయం, గోరక్షణ కోసం ఉద్యమం, శ్రీరామ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు.
- ఇతర సమాచారం: హిందూ ధర్మ సంరక్షణ కోసం వివిధ హిందూ సంస్థలతో కలిసి పోరాటం.

యాకుత్‌పురా

అభ్యర్థి పేరు: నక్కబోయిన వీరేందర్ బాబు యాదవ్



వయసు: 1974 జూన్ 13, (49) ఏళ్లు
విద్యార్హత: బీఎస్సీ, ఎంబీఏ.
నివాస ప్రదేశం: సైదాబాద్.
వృత్తి: రాజకీయం
ప్రవృత్తి: వ్యాపారం.
కుటుంబం: భార్య భాగ్యరేఖ, కూతురు సాయి తనివి, కుమారుడు సాయి భూషణ్.

అనుభవం: 2011 నుంచి బీజేపీలో పని చేస్తున్నారు. ప్రస్తుతం బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నాడు. ఎడ్యుకేషన్ సెల్ సిటీ కన్వీనర్, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధిగా పనిచేశాడు.

బహదూర్‌పురా

అభ్యర్థి పేరు: వై.నరేష్



తల్లిదండ్రులు: శారదా బాయి, శంకర్ జీ
వయసు: 1982 జూన్ 13, (41) ఏళ్లు
విద్యార్హత: పదో తరగతి
నివాస ప్రదేశం: అలియాబాద్
వృత్తి: రాజకీయం ప్రవృత్తి: వ్యాపారం
కుటుంబం: భార్య పుష్ప, ఇద్దరు పిల్లలు సంతానం

అనుభవం: 2000 సంవత్సరం నుంచి పార్టీలో క్రియాశీలకంగా కొనసాగుతున్నారు. భాగ్యనగర్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. రెండు పర్యాయాలు బహదూర్‌పురా అసెంబ్లీ కన్వీనర్‌గా పని చేస్తున్నారు. 2020లో శాలిబండ డివిజన్ కార్పొరేటర్‌గా పోటీ చేసి ఓటమి పాలయ్యాడు.

చార్మినార్

అభ్యర్థి పేరు: మేఘారాణి అగర్వాల్



తల్లిదండ్రులు:
తండ్రి అశోక్ కుమార్ అగర్వాల్
పుట్టిన తేదీ:
1981 ఫిబ్రవరీ 20,(42) ఏళ్లు
భర్త పేరు: ఉమేష్ అగర్వాల్, పిల్లలు: ఇద్దరు కుమార్తెలు
నివాస ప్రదేశం: ఘాన్సీబజార్, విద్యార్హత: ఎల్.ఎల్.ఎం
వృత్తి: న్యాయవాది

రాజకీయ నేపథ్యం: కాలేజీ రోజుల నుంచి ఏబీవీపీలో పని చేసిన అనుభవం. 2007 నుంచి పార్టీలో పలు హోదాలు, 2014 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఘాన్సీబజార్ డివిజన్ కార్పొరేటర్‌గా విజయం. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యురాలు.

కనుల పండువగా శరన్నవరాత్రి ఉత్సవాలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. అమ్మవారికి రోజుకో అలంకారం చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. ఆయా ఉత్సవ కమిటీ ప్రతినిధులు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి కనువిందు చేస్తున్నారు. ప్రతిరోజూ ప్రత్యేక అర్చనలు, అభిషేకాలతో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతున్నాయి.
– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



పూజల్లో బీఆర్‌ఎస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్‌యాదవ్



ఆర్యపేట్ నవరాత్రి ఉత్సవాల్లో బీఆర్‌ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్



గోల్కొండలో.. శ్రీకాంత్‌చారి తదితరులు



మీరాలంమండిలో నాగనాథ్ మాశెట్టి దంపతులు



రిసాల బజార్‌లో..



ఫలక్‌నుమాలో..



శివ నాగలింగేశ్వర ఆలయంలో..



పూజల్లో కాశమోని శ్యామ్‌రావు ముదిరాజ్



వేడుకల్లో మాజీ కార్పొరేటర్ ముఖేష్ సింగ్



గుడిమల్కాపూర్‌లో.. దేవర శ్రీనివాస్ తదితరులు



ఇమాంపురా ఎన్‌బీఎస్‌లో.. కార్పొరేటర్ దర్శన్, జైమాతాది గ్రూప్ ఆర్గనైజర్ శ్రీకాంత్ తదితరులు



వాసవి కన్యాకపరమేశ్వరి ట్రస్టు భవనంలో..



నాగుల బండ బీఆర్ అంబేడ్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

క్లుప్తంగా...

కార్వాన్‌లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం



గోల్కొండ: ఈసారి కార్వాన్‌లో బీఆర్‌ఎస్ విజయం ఖాయమని ఎమ్మెల్సీ ప్రభాకర్ అన్నారు. ఆదివారం మోహినీ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్‌ఎస్ కార్యకర్తలకు శిక్షణ శిబిరం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాష్, తూమ్‌కుంట అరుణ్‌కుమార్, శేఖర్‌రెడ్డి, శివరాత్రి రాములు, పద్మ, మంజుల పాల్గొన్నారు.

24న మూసీనదిలో రావణ దహనం



జియాగూడ: ఈనెల 24న పురానాపుల్ మూసీనదిలో 73వ వార్షికోత్సవం విజయదశమి సిమోల్లంగన్ సమితి నారాయణ్ కాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రావణదహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు టి.జితేందర్ సింగ్, మనోజ్‌సింగ్, కిషన్‌సింగ్ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్సీ ప్రభాకర్, మిత్రకృష్ణకు ఆహ్వాన పత్రికను అందజేశారు. 51 అడుగుల రావణ దహన బొమ్మను హన్మంతుడు దహనం చేస్తారన్నారు.

ఎమ్మెల్యే రాజాసింగ్‌కు శుభాకాంక్షలు



సాక్షి, సిటీబ్యూరో: గోషామహల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాజాసింగ్ పేరును బీజేపీ అధిష్టానం ప్రకటించింది. ఈ సందర్భంగా గన్‌ఫౌండ్రీ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు తోట విజయ్‌కుమార్ ఆదివారం ఎమ్మెల్యే రాజాసింగ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రానున్నది బీజేపీ ప్రభుత్వమే



ప్రజలకు మిఠాయిలు పంచుతున్న కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్

సుల్తాన్‌బజార్: దేశంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ జాంబాగ్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ అన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మిఠాయిలు పంచిపెట్టి ఆయన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలో రాజాసింగ్‌కు అధిష్టానం టికెట్ కేటాయించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మరోమారు రాజాసింగ్ గెలుపొందుతారన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, అమిత్‌షా నేతృత్వంలో దేశంలో బీజేపీ మరోమారు అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు అమర్‌సింగ్, ప్రవీణ్, శివ, నర్సింగ్, రవి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే బీఆర్‌ఎస్ హ్యాట్రిక్

అబిడ్స్: సీఎం కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రగతి, అభివృద్ధితోనే బీఆర్‌ఎస్ ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధిస్తుందని గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. గోషామహల్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, నందకిశోర్ వ్యాస్ బిలాల్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నందకిశోర్ వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయన్నారు. అన్నివర్గాల ప్రజలు బీఆర్‌ఎస్‌ను ఆదరిస్తున్నారన్నారు. గోషామహల్ నియోజకవర్గంతో పాటు రాష్ట్ర నలుమూలలా బీఆర్‌ఎస్ విజయ ఢంకా మోగిస్తుందన్నారు. కాంగ్రెస్, బీజేపీల అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూజవ్యాస్ బిలాల్, పప్పుమాత్రే, రాజుయాదవ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



నందకిశోర్ వ్యాస్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

వైభవంగా మాతారాణికా విశాల్ జాగరణ్



ఎమ్మెల్యే రాజాసింగ్‌ను సన్మానిస్తున్న ధూల్‌పేట్ నవరాత్రి ఉత్సవ సమితి ప్రతినిధులు

జియాగూడ: రహీంపురా ఆటస్థలంలో మాతారాణికా విశాల్ జాగరణ్ భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. శనివారం రాత్రి ధూల్‌పేట్ నవరాత్రి ఉత్సవ సమితి చైర్మన్ ఎం.శ్రీధర్‌బాబు, అధ్యక్షులు జితేందర్ సింగ్, ప్రధాన కార్యదర్శి పిట్టల కృష్ణ, కోశాధికారి, నిర్మేష్, సలహాదారులు పి.రవీందర్‌సింగ్, టి.వి పిన్‌రాజ్ సింగ్ ఆధ్వర్యంలో మాతేశ్వరీకి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గాయకుడు ఠాకూర్ రవిసింగ్, కోమల్ తివారీ, రాజ్‌కుమార్ గేయాలు మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే రాజాసింగ్, బీఆర్‌ఎస్ నాయకుడు నందకిశోర్ వ్యాస్, కార్పొరేటర్లు శశికళ, శంకర్‌యాదవ్, మాజీ కార్పొరేటర్‌లు ముఖేష్ సింగ్, పరమేశ్వరీ సింగ్, ఆల పురుషోత్తమ్, వైకుంఠం, ప్రేమ్‌సింగ్‌రాథోడ్ తదితరులు హాజరయ్యారు.

దసరా సమ్మేళనం ఘనంగా నిర్వహిస్తాం

గోల్కొండ: గోల్కొండ కోటలో దసరా సమ్మేళనాన్ని గతంలో కంటే భారీ ఎత్తున నిర్వహిస్తామని గోల్కొండ హిందూ సేవా సమాజ్ ప్రతినిధి డి.శ్రీకాంత్‌చారి అన్నారు. హిందూ సేవా సమాజ్ ఆధ్వర్యంలో గోల్కొండలో జరిగే దసరా సమ్మేళనం ఉత్సవల ఆహ్వాన పత్రాన్ని ఆదివారం ఆయన బీజేపీ సీనియర్ నాయకుడు దేవర శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు శతాబ్దాలకు పైగా గోల్కొండ కోటలో హిందూ సేవా సమాజ్ వారు కులమతాలకు అతీతంగా దసరా సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ ఉత్సవాల్లో గోల్కొండ కోట పరిసర ప్రాంతాలకు చెందిన ముస్లింలు పెద్ద ఎత్తున హాజరవుతారని ఆయన అన్నారు. ఇక్కడ జరిగే రావణ దహన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందన్నారు.



దేవర శ్రీనివాస్‌కు ఆహ్వానపత్రాన్ని అందజేస్తున్న శ్రీకాంత్‌చారి

అందరి మద్దతుతో మజ్లిస్ బలోపేతం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

గోల్కొండ: అన్ని వర్గాల ప్రజల సహకారంతో మజ్లిస్ బలియమైన రాజకీయ శక్తిగా రూపుదిద్దుకుందని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. ఆదివారం కార్వాన్ యాదవ సంఘం సమావేశం ఎస్‌డీపీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా యాదవ సోదరులు ఆయనకు గొర్రెను బహూకరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్వాన్‌లో యాదవ సోదరుల మద్దతు సంపూర్ణంగా మజ్లిస్‌కే ఉందని అన్నారు. మజ్లిస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని ప్రతి ఒక్కరికి తెలుసు అని ఆయన అన్నారు. బీసీ మహిళలకు సైతం తమ పార్టీ మద్దతుగా ఉంటూ వస్తుందని ఆయన అన్నారు. కార్పొరేటర్లు మహ్మద్ నసీరుద్దీన్, స్వామియాదవ్, యాదవ సంఘాల ప్రతినిధులు కృష్ణాయాదవ్, సాటు జంగయ్య యాదవ్, రమేష్ యాదవ్, యాదయ్య యాదవ్, విక్రమ్ యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎస్‌సదన్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీసీపీ



సంతోష్‌నగర్: ఐఎస్‌సదన్ పోలీస్‌స్టేషన్‌ను ఆదివారం సౌత్, ఈస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన బి.రోహిత్ రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు సంతోష్‌నగర్ డివిజన్ ఏసీపీ మహ్మద్ గౌస్, ఇన్‌స్పెక్టర్ ఎస్.మల్లేష్ బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దసరా ఉత్సవాలు, ఎన్నికల సందర్భంగా తీసుకుంటున్న చర్యలు, బందోబస్తుపై ఆయన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధుల్లోని అన్ని ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రంగురంగుల పువ్వులతో అందంగా బతుకమ్మలను పేర్చి మహిళా ప్రజాప్రతినిధులు, యువతులు, బాలికలు బతుకమ్మ ఆడుతూ సందడి చేస్తున్నారు.
– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



మహేష్‌నగర్‌లో..బతుకమ్మతో మహిళలు



గుడిమల్కాపూర్‌లో..



బతుకమ్మలతో చిన్నారులు



బతుకమ్మ వేడుకల్లో ప్రొఫెసర్ డాక్టర్ మయూరి, వందన, ప్రియాంక తదితరులు



గుడిమల్కాపూర్ సాయిబాబా ఆలయంలో..



విజయనగర్ కాలనీలో..